జానపద నవలా సమ్రాట్ దాసరి సుబ్రహ్మణ్యం మరో మహత్తర సృష్టి

జనవరి విడుదల - పూర్తి వివరాలు వచ్చే సంచికలో...



# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | ... | రు. 72-00 | రు. 60-00 |
| 2. | **నేనూ-చీకటి** (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 3. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 4. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 5. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | ... | రు. 75-00 | రు. 60-00 |
| 6. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 7. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 8. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 10. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | ... | రు. 150-00 | రు. 130-00 |
| 11. | **గణిత విశారద** *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 12. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 13. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 14. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 15. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 60-00 | రు. 50-00 |
| 16. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | ... | రు. 100-00 | రు. 80-00 |
| 17. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 18. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 19. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 20. | **'రచన' అనువాద కథలు** | 30 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 21. | **'రచన' అనువాద నవలలు** | ముగ్గురు రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 22. | **సాలెగూడు** www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 24. | **కథావాహిని - 2006** | 27 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 25. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 26. | **ఔనా...!** | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 27. | **చంద్ర కార్టూన్లు** | చంద్ర | ... | రు. 120-00 | రు. 100-00 |
| 28. | **విలువల వెల ఎంత?** | ఎలక్ట్రాన్ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 29. | **ఐసిసియు** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 30. | **వీరవిక్రమార్కము (అను) బొమ్మలు చెప్పిన కథలు** | పాలెపు బుచ్చిరాజు | ... | రు. 80-00 | రు.70-00 |
| 31. | **తెలుగు నాటక సాహిత్యం-హాస్యరస పోషణ** | ఎన్. తారక రామారావు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 32. | **కథావాహిని - 2007** | 26 మంది రచయితలు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 33. | **కథావాహిని - 2008** | 24 మంది రచయితలు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 34. | **అందేవ్ కథలు** | అందే గోపాలకృష్ణమూర్తి | ... | రు. 150-00 | రు. 130-00 |
| 35. | **కథావాహిని - 2009** | 36 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 36. | **మా కుటుంబం** *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 37. | **కోతి రాతలు** *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 38. | **కథావాహిని - 2010** | 28 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 39. | **దాసరి సుబ్రహ్మణ్యం రచనల సెట్ :** | | | | |
| | **- దాసరి సుబ్రహ్మణ్యం కథలు** | 39 కథలు | | రు. 390-00 | రు. 360-00 |
| | **- అగ్నిమాల** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | | | |
| | **- మృత్యులోయ** *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | | | |
| 40. | **మనిషి మరక** | అక్కినపల్లి సుబ్బారావు కథలు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 41. | **ది ఎపిడమిక్ - హెచ్వైడి వైరస్** *(నవల)* | డా. చిత్తర్వు మధు | ... | రు. 120-00 | రు. 100-00 |
| 42. | **కథావాహిని - 2011** | 21 మంది రచయితలు | ... | రు. 120-00 | రు. 100-00 |
| 43. | **ఒకే ఒక్క మిథునం** *(10 కాపీలు)* | శ్రీరమణ | ... | రు. 400-00 | రు. 300-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P. పద్ధతి లేదు.** DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్

సంపుటి: 11
సంచిక : 9
డిసెంబర్: 2011

రచన ఇంటింటిపత్రిక

229

పేజీలు : 100
వెల :
₹ 25/-

ముఖచిత్రం : 'జ్యోతి' కృష్ణసంచిక :: చిత్రకారుడు : బాపు (1963)

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు"; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044.
ఫోన్ : (ఆ): 040 - 2707 1500 :: (ఇ): 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేక రచనలు :
'జ్యోతి' కృష్ణసంచిక నుండి.... 35-62

## కథలు

కథాపీఠం కథ :: పాలపుంతలో ముళ్లు
- మూలా రవికుమార్ 18

జనరంజని - వసుంధర 30

కథాపీఠం కథ :: మ్యా....వ్.....!!!
- చుండూరు సీత 75

ఆయువు - కట్టుకోలు సుబ్బారెడ్డి 65

గెలుపు - ఛాయామల్లిక్ 83

కథాపీఠం కథ :: వేదభూమి
- డి. కామేశ్వరి 84

## శీర్షికలు

ఉత్తరరచన 6

పజిలింగ్ పజిల్ - 229 నిర్వహణ : సుధామ 8

సాహితీ వైద్యం - వసుంధర 65

అమృతవర్షిణి - డా॥ కె.వి. రమణ 82

## సీరియల్ రచనలు

కుజుడి కోసం
- డాక్టర్ చిత్తర్వు మధు 12

పిల్లకోతి కిచకిచలు
- వై. శేషతల్పశాయి 35

ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 90

అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 95

## విశేషరచన

అవసరాల నవల - 'అది ప్రశ్న-ఇది జవాబు' 95

## అక్కడక్కడక్కడా

'జ్యోతి' కృష్ణసంచిక కార్టూన్లు

గోపులు :: బాపు

వచ్చే సంచిక ..... ఆంధ్ర సచిత్ర వార పత్రిక, ఆంధ్రపత్రిక, భారతి సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాద్‌గారి శతజయంతి ముగింపు సందర్భంగా విశేష సంచిక!

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**
**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702
*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***



(21-12-1931 :: 28-10-2011)

శ్రీ అవసరాల రామకృష్ణారావుగారు బలంగీర్‌లో ఉద్యోగిస్తున్న రోజుల్నించీ పరిచయమే అయినా ఆయన విశాఖ మకాం మార్చిన తర్వాత వ్యక్తిగత పరిచయం మరింత బలపడింది - 'రచన' ప్రారంభించిన తరువాత మరీనూ! తొలి సంచిక నుంచీ పజిలింగ్ పజిల్('అవిద్య-అవివేకం' అనేది గూఢనామం)తో బాటు సైంటిఫిక్ సమస్యలతో పాఠకులను తికమక-మకతిక పెడుతూ అలరించారు, కొన్నేళ్లపాటు.

అక్కయ్యపాలెంలో మెయిన్ రోడ్డుకు చెరో పక్కనా మా ఇళ్లు ఉండడంతో దాదాపు రోజు విడిచి రోజన్నా కలుస్తూండే వాళ్లం. పోచుకోలు కబుర్లు కాకుండా పనికొచ్చే-పనికి వచ్చే కబుర్లుండేవి. అలాంటి వాటిలో ఒకటి - *'మనం చచ్చేక తగలేసి బూడిద చేసే బదులు...'* అన్నది ముఖ్యమైనది. ఆ తర్వాత దాన్నాయన ప్రచారం చేసి ఆచరణలోనికి తెచ్చారు కూడానూ! ఇదిప్పుడు గుర్తురావడానికి కారణం తాను నమ్మి ప్రచారం చేసిన దానిని ఆచరణలో పెట్టడం! ఉద్యోగ ధర్మంగా ఆనాడు విద్యార్థులకు పాఠాలు చెప్పిన ఆచార్యుడు, ఊపిరి ఆగిన తరువాత కూడా విద్యార్థులకు పాఠకోప కరణంగా మారిపోయారు - ఉస్మానియా వైద్యకళాశాల ఎనాటమీ విభాగంలో! ఆ విధంగా సాంఘిక ధర్మం పాటించే పౌరుడిగా, నిబద్ధత గలిగిన రచయితగా తాను నమ్మిందీ, రాసిందీ ఆచరించి చూపిన మానవతా వాది అవసరాల వారు!

ఈ సందర్భంలో ఒక చిన్న విషయం జ్ఞప్తికి వస్తోంది. ఈయన చిన్నప్పటి సహాధ్యాయులు ఇద్దరు కూడా రచయితలే! ముగ్గురిలో ఈయనే చాలా మంచి రచయిత అని చాలామంది అంటుంటారు. ముఖ్యంగా ఈయన తాను ఆంగ్లోపన్యాసకుడై ఉండీ, పిల్లల కోసం సైన్సు గురించీ, లెక్కల గురించీ సులభరీతిలో పుంఖాను పుంఖాలుగా ఏళ్ల తరబడి రాసి అలరించి మెప్పించారు.

ఇక కథకుడిగా అవసరాలవారి స్థాయి స్థాయే! పిల్లవాడి మనస్తత్వం కలిగిన ఆయన రచనల్లో చాలాచోట్ల ఆ ప్రభావం కనబడుతుంది. సున్నితమైన మనస్తత్వ విశ్లేషణ ఆయన ప్రత్యేకత! ఆయన్ని తల్చుకోగానే చాలామందికి అందమైన ఆత్మహత్యలు, అరుదైన ఆత్మహత్యలు- అయిదు రకాల ఆత్మహత్యలు గుర్తొస్తాయి. వెన్వెంటనే ఆయన కథలనేకం మదిలో తటిల్లతలా మెరుస్తాయి-అలరిస్తాయి -ఆలోచింపజేస్తాయి. అలాంటిది మొట్టమొదటిసారి తెలుగు కథకి కేంద్ర సాహిత్య అకాదెమీ బహుమతి ఈయన సహాధ్యాయుని వరించినప్పుడు కొందరు మిత్రుల మధ్య జరిగిన సంభాషణకు ఈయన ముక్తాయింపు :

"రావిశాస్త్రికి రాలేదు, బలివాడకు రాలేదు, మధురాంతకంకు రాలేదు, కారాకు రాలేదు. వాళ్ల తర్వాతేగదా నేను. ఆయన సంపాదించుకున్నాడు - నాకు ఆ విద్య రాదు - అంతే!"

ఇలా నిజాల్ని నిక్కచ్చిగా పెళుసుగా, పెంకెగా చెప్పినా అందులోని నిఖార్సయిన నిజాయితీ, మాటల గారడీ, విరుపూ అనితరసాధ్యాలు. మాటల్లోగానీ, ఉత్తరాల్లోగానీ అయన మాటలను 'పన్'తారు.

*అదాయన పేటెంట్!*

ఆయన కొంచెం పొట్టివాని క్రిందే లెఖ్ఖ. అందుకేనా మీ మొదటి కథ పేరు *'పొట్టి పిచ్చిక కథ'* అని పెట్టారు అంటే హాయిగా నవ్వేసేవారు. ఆ కథ తన పదహారో ఏట రాసేరు. తొలి కథ ప్రచురించిన 'చందమామకు *'తాత చేతి నీతి కతలు'* అనే శీర్షికన వరుసగా కథలు రాయాలనుకుని ముందుగా రెండు రాసేరు.

మొదటి కథ ఈ సంచిక(99వ పేజీ)లో చదవవచ్చు. రెండవది 'అవిశ్వాసం' డిసెంబరు నెల 'చందమామ'లో చదవవచ్చు. ఒక రచయిత తొలి, చివరి కథలు రెండూ ఒకే పత్రికలో రావడం అన్నది యాదృచ్ఛికమే కాదు - అపురూపం కూడానూ!

ఇంకా మన మధ్యే శారీరకంగా ఉన్న అవసరాలవారికి నివాళు లర్పించడం అనుచితమేమో! అందుకే ఆయనకి మౌనంగా ......

**229**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# ఉత్తరం రచన



**'రచన' - ఒక సెప్టెంబర్, 2011 సంచిక విదేశీ యాత్రా విశేషాలు**

బాపుగారి కుంచె నుండీ వెలువడిన బీనాదేవి దంపతుల ముఖచిత్రంతో విమానాన్నెక్కబోతున్నానని ఆనందపడ్డాను.

నాకిప్పటికీ బాగా గుర్తుంది – నన్ను భద్రంగా సెప్టెంబర్ ఒకటో తారీకునాడే కవర్లో పెట్టిన తరువాతే చేరవలసిన చిరునామాని చేర్చినందుకు సంతోషించాను – నా అందమైన ముఖచిత్రం మీద అడ్రస్ కాగితాన్నైనా సరే అతికిస్తే నేను తట్టుకోగలనా? 'రచన' పత్రికాలయం నుండీ బయలుదేరిన తరువాత కొంతసేపటికి హఠాత్తుగా నాకు బయట వెలుతురు కనిపించింది. ఒక కన్ను చూడగలిగేటంత మేర నన్నుంచిన కవరుకి కంత చేశారెవరో.

నాకు మొదట ఆనందం కలిగిన మాట నిజం – దారిపొడుగునా కనిపించే విశేషాలని చూసే అవకాశం కలిగుతోందని అందరూ అమెరికా వెడతారు. కానీ నాలాగా చుట్టుపక్కల పరికించి చూస్తూ వెళ్ళగలిగిన అవకాశం ఎంతమందికి వస్తుంది అనుకున్నాను.

అయితే, ఆ కంతలోనుంచీ చూస్తే మిగిలిన కవర్లు నన్ను చూసి జాలిపడడం కనిపించింది. నన్ను ఉన్నచోటే వదిలేసి అవన్నీ వెళ్లిపోతుంటే నాకు గాభరా వేసింది. 'ఆగండి' అంటే అవేవీ వినిపించుకోలేదు. 'నన్నెందుకు వదిలేసి వెడుతున్నారో అదైనా చెప్పండి' అంటే ఒక కవరు నామీద జాలిపడి, నా కవరు మీద స్టాంపులు ఉండవలసిన చోట కంత మాత్రమే వున్నదనీ – అందువల్ల నేను ఇంక ఎక్కడికీ వెళ్ళలేననీ చెప్పింది. నాకు చాలా విచారమేసింది. నా కోసం నిరీక్షిస్తున్న వాళ్ల మాట ఏమిటని అడిగాను. వాళ్ళెవరికీ నాకు జవాబిచ్చేటంత సమయం లేదనీ, పైగా నాకు జవాబులు చెబుతూ కూర్చుంటే వాళ్లకి కూడా నా గతే పట్టవచ్చుననీ భయపడి పరిగెత్తుకుని వెళ్ళిపోయారు.

ఎవరో నన్ను నాలాంటి వాళ్ళున్న కుప్పలో పారేసి వెళ్ళిపోయారు. ఆ కుప్పలోని వాళ్ళు నా రాకని కళ్ళారా చూసి నిట్టూర్చారు. అంతమందికి పట్టిన గతే నాకూ పట్టిందని అర్థమయి నా అమెరికా ప్రయాణం మీద ఆశలన్నీ పూర్తిగా వదిలేసుకున్నాను. అట్లా ఒకమూల పడి ఎన్నాళ్ళు సొమ్మసిల్లిపోయానో గుర్తులేదు.

ఎప్పుడో ఒకసారి ఎవరో తోసినట్లనిపించి కిందపడుతున్నాను అని భయపడి పట్టుకోసం ప్రయత్నించాను. కానీ, చూసేసరికి, నేనో కన్వేయర్ మీద వెడుతున్నాను. నేనున్న కుప్పని చెత్తకాగితాల కింద తీసుకుపోతుంటే ఆ కుప్పలో మిగిలిన వాళ్ళందరూ వాళ్ళందరికీ ప్రతినిధిగా నన్ను కన్వేయర్ మీదకు పడేలా తోశారని అర్థమై వాళ్ళ సహాయాన్ని మరచిపోలే ననీ, నేను స్వయంగా గమ్యం చేరితే తప్పకుండా వాళ్ళ ఇక్కట్లని ప్రపంచానికి తెలియపరుస్తాననీ, దానికి కారణ భూతులైన వాళ్ళ గురించీ లోకానికి చాటింపు వేస్తాననీ ప్రమాణం చేశాను.

నా అదృష్టంకొద్దీ భారతదేశాన్ని వదిలేదాక నన్ను ఇంకెవరూ పట్టించుకోలేదు. అమెరికాలో అడుగు పెట్టిన తరువాత నాకున్న స్టాంపు విహీనత గురించి భయమేసింది. ఇక్కడ వీళ్ళు నన్ను రానీయకుండా ఆపితే? అన్న భయం కలిగింది.

ఎవడో ఒకడు చూశాడు కూడా. వాడు వాడి సూపర్వైజర్ని పిలిచాడు.

'దీనిమీద స్టాంపులని కట్ చేశారెవరో, ఏం చేద్దాం?' అని అడిగాడు.

'స్టాంపులు లేకుండా ఇండియా నించీ ఇంత దూరం రావడమే ఆశ్చర్యకరం. ఇక్కడెందుకు ఆపడం? గమ్యానికి చేర్చు' అన్నాడతను.

నేనతనికి మనస్సులోనే కృతజ్ఞతని తెలియపరుచుకున్నాను. గమ్యం చేరిన తరువాత నాకు ఆనందం వేసింది. అక్టోబర్ అయిపోవడానికి రెండు రోజులు మాత్రమె మిగిలినప్పుడు చేరితే ఏం, చేరానన్న సంతృప్తి కలిగింది. నేను అమెరికా రావడానికి ఇన్ని ఇబ్బందులు పడవలసివస్తుందని అనుకోలేదెప్పుడూ.

అయితే, నేను ఈ సంవత్సరంలో ఈ గమ్యానికి చేరిన రెండో 'రచన' పత్రికని మాత్రమే అని తెలిసినప్పుడు, పత్తాలేకుండా పోయి, ఎక్కడో చిత్తుకాగితాల కుప్పల్లో మిగిలిన ఏడు పత్రికలని తలచుకుంటే నాకు సంతోషం ఇగిరిపోయి – దాని స్థానంలో దుఃఖం చోటుచేసుకుంది.

ఈ సంగతిని ఎలాగైనా 'రచన' ప్రచురణకర్తలకి తెలియ చెయ్యాలని ఈ యాత్రానుభవాలని కాగితమ్మీద పెడుతున్నాను.

మమ్మల్ని పోస్ట్ చేసేటప్పుడు మా అందాన్ని ఇనుమడింపచేసే స్టాంపులని అతికించకండి. ఏ హంగులూ లేని ఫ్రాన్కింగుని వాడి మా యాత్రలలో అనవసరమైన ఇక్కట్లకు అవకాశం లేకుండా చెయ్యండి, ప్లీజ్!

*– తాడికొండ కె. శివకుమారశర్మ (హెర్న్డన్–వర్జీనియా)*

*(ఈ పోస్టల్ విలాపం బాగుందనడానికి మనసొప్పటంలేదు. కారణం ఈ పరిస్థితి మీకూ, మాకూ నిజంగా విలాపంగావడమే! వేల రూపాయల పోస్టల్ స్టాంపులకు కక్కుర్తిపడే ఉద్యోగులతో కూడిన అవుట్‌సోర్సింగ్ విధానం ద్వారా ఆ డిపార్ట్‌మెంట్ మన కందించిన బహుమానం ఇది. ఇక్కడా గత సంవత్సర కాలంగా ఫిర్యాదులు ఎక్కువగానే అందుకుంటున్నాం – మరో కాపీ వారికి పంపిస్తున్నాం. ఈ మరలా పత్రిక కాపీ పంపడం అనేది విదేశీ చందాదారుల విషయంలో సాధ్యపడదుగదా! ఎలాగూ విదేశాలకి పంపే పత్రికలకు రాయితీని పోస్టలు శాఖవారు ఉపసంహరించారు కదాని నవంబరు సంచికను జి.పి.ఒ.లో పోస్టు చేశాం. అది మీతోబాటు చాలామందికి 10–12ల నాటికి అందింది. అందుకు రెగ్యులర్ పోస్టల్ శాఖోద్యోగులకు కృతజ్ఞతలు చెప్పుకోవాలి. ఇకముందూ ఇదే పద్ధతి పాటించగలమని మనవి.*

*– సంపాదకుడు)*

మా 'కాళ్లు పరాంకుశం' కథకి బుద్ధవరపు జగన్నాథరావు (రమేష్) స్మారక కథా పురస్కారం గొప్ప గుర్తింపు. ఎంపిక చేసిన శ్రీ తా.జ.రావుగారికి, పురస్కార ప్రదాతలు శ్రీ బి. రామమూర్తి, శ్రీమతి బి. జానకీదేవి గార్లకు మా హృదయపూర్వక ధన్యవాదాలు.

*– వసుంధర (హైదరాబాదు)*

'ఇచట కలలు అమ్మబడును' చదివి చాల గొప్పగా ఉంది అనుకొన్నాను. ఆ తరువాత 'విజయ పెళ్లి' చదివి ఇది ఇంకా బావుందే అని త్రిల్ అయ్యాను. ఆపై 'వానా కాలం సాయంత్రం' అనుభవించాక అద్భుతంగా ఫీలయ్యాను.

వరుసగా మూడు ముచ్చటైన కథలు!

ఒక దాన్ని మించి మరొకటి!

ఆ మధ్య 'ఆహ్లాదకర కథల పోటీ' పెట్టాం గుర్తుందా? ఈ చివరి కథలాటి కథల కోసమే! కొందఱు వృద్ధ రచయితలకి అది అర్థం కాలేదు.

'రచన' బావుంది..... నిజంగా.... నిజంగా!

*– యండమూరి వీరేంద్రనాథ్ (హైదరాబాదు)*

# వానాకాలం సాయంత్రం

## 'వనమాలి'

ఈ కథారచయితని తన చిరునామా తెలియజేయవలసిందిగా కోరుతున్నాము.

*–సంపాదకుడు*

అక్టోబరు 'రచన'లో 'పలుకు తేనె...' కథలో అన్నమయ్య పల్లవులలో ఎన్ని తప్పులు! 'మైకులు కక మదవరి' (పుట 88, మొదటి కాలం–క్రింది నుంచి 4వ పేరా), 'ఏమోనో బిగురు' (పుట 89, 2వ కాలం–క్రింది నుంచి 4వ పేరా).

రచయిత అలా ఎలా వ్రాస్తారు?

సంపాదకులంత ఉపేక్ష చూపడమా?

'రచన'కు తగదిది తగదిది తగనే తగదిది!

*– వే॥ఆ॥కృ॥ రంగారావు (చెన్నయ్)*

*(వ్రాతప్రతితో సరిచూడడం జరిగింది. రచయిత్రి చేసిన తప్పులు కావివి. ఫ్లూక్‌లీడరు గావించిన అప్పుతచ్చులు. బాధ్యత సంపాదకుడిదే! సందేహం లేదు మరి!*

*పత్రికలలో దొర్లే తప్పులను మళ్లీ సవరించుకునే అవకాశం ఉండదు. అంతేగాక మలి ముద్రణలో సవరించుకునే సదుపాయమూ ఉండదు. కానీ పుస్తకాల విషయం వేరు – మలి ముద్రణలో తప్పులను సవరించుకునే అవకాశం ఉంటుంది. కానీ అందుకు దోహదపడాల్సింది చిత్తశుద్ధి కలిగిన సద్విమర్శకులు. ఇటీవలి కాలంలో వచ్చిన కొందరు రచయితల సమగ్ర సంపుటాలలోనూ, సంగీత దర్శకుల గ్రంధాలలోనూ, చిత్ర నిర్మాతల చరిత్ర గ్రంధాలలోనూ అనేకానేక అచ్చుతప్పులే కాక 'ఫాక్ట్యుయల్ ఇన్‌కన్‌స్టెన్సీస్‌తో పాటు హిస్టారికల్ బ్లండర్స్' కూడా ఉన్నాయిట. కానీ విమర్శకులు వాటి జోలికి వెళ్లకుండా మైమరచి జేజేలు పలికినారట. తత్ఫలితంగా మలి ముద్రణలలో కూడా ఆ తప్పులు సవరించబడవుగాక బడవు! చేసేదేమీలేక దీని భావమేమి తిరుమలేశా అనుకుని కళ్లు మూసుకున్నారు అభిరుచిగల పాఠకులు! – సంపాదకుడు)*

❖

# జ్యోతి పిల్లకోతి కిచకిచలు

ఓణీలేసుకునే పడుచుపిల్ల నిండుగా, సొగసుగా పట్టుచీర కట్టుకుని కనబడితే ఎలా ఉంటుంది? ఆరాధనతో, భక్తితో చూడాలనిపిస్తుంది కదా! సరిగ్గా చెంగు చెంగున ఎగిరే 'జ్యోతి' ముగ్ధగా 'కృష్ణ జ్యోతి'గా (ఆగష్టు, 63) అపురూపంగా వెలువడింది.

'జ్యోతి' వాళ్లన్నట్లు నిఝంగా కృష్ణుడంత అందంగానూ ఉంది.

*సంచికంతా కృష్ణమయమే!*

*ప్రతి పేజీ ఓ రసగుళిక!*

*కనులకు కమనీయం!*

*హృదయాన్ని తాకిన కమ్మతెమ్మెర!*

ఆ సంచిక విస్తృత ప్రచారం కోసం డెమీ సైజులో రాధాకృష్ణులతో ఓ పోస్టర్ వేశారు కూడా! *(చూడుడు : రెండవ పేజీ).* దాన్ని మా బాపట్లలోని న్యూస్ ఏజెంట్ నల్లాచారి దగ్గిర ఎనిమిది రూపాయలిచ్చి సొంతం చేసుకున్నాను. ఇప్పటికీ ఆ రాధాకృష్ణులను చూస్తే ఎంతో తన్మయత్వం కలుగుతుంది.

ఒక్కసారిగా మనవాళ్లీ మార్పుని జీర్ణిం చుకోలేకపోయారేమో!

ఆ సంచిక కాపీలు అంతగా అమ్ముడు పోలేదని విన్నాము అప్పుడు.

"కృష్ణసంచిక ఒక అపురూపం" అని ఆ మధ్య అంటే వెంటనే, "అప్పుడు సర్క్యు లేషన్ ఢామ్మని పడిపోయింది" అన్నారు బాపుగారు.

అయినా కొన్ని పనులు ఆత్మసంతృప్తి కోసం చేస్తుంటాం – ఫలితాలను పట్టించు కోకుండా!

ఆ రోజుల్లో ఆ సంచిక రెండు కాపీలు కొన్నాను. ఒకటి బైండులోకి వెళ్ళగా మరోటి ఎప్పుడు పడితే అప్పుడు మానసో ల్లాసమ్ కోసం తిరగేయడానికి.

'కృష్ణసంచిక' పూర్తిగా కాపీలు తీసి కొన్ని పదుల పదుల మందికి పంపిఉంటాను. ప్రతి ఒక్కరూ మెచ్చుకున్నవారే! ఇప్పటికీ ఆ కార్యక్రమం అప్పుడప్పుడూ కొనసాగు తూనే ఉంది. ఇప్పుడింక ఆ పని ఆపేయ డం జరుగుతుంది.

కారణం – ఈ సంచికలో 'కృష్ణసంచిక' నుంచి మచ్చుకి ఒకటో రెండో రచనలు వేదామని ఎంపికకు కూచుంటే అది అసాధ్యమని తేలిపోయింది. ఏ రచనను వదిలేద్దామని అనుకున్నా మనసు ఒప్ప లేదు. ఒక స్థితిలో పూర్తి 'కృష్ణసంచిక'ను యధాతథంగా పునఃప్రచురిద్దామనీ అని పించింది. చివరాఖరికి, ఉన్న పరిమితు లకు లోబడి, సగంపైగా రచనలను ఈ సంచికలో ఇస్తూ మిగతా వాటిని వచ్చే సంచికలో రచనాభిమానులకు అందించ గలుగుతున్నాను. ఈ పరిమితులన్నవి ఆ రోజుల్లో 'జ్యోతి' సంపాదక వర్గాన్ని కూడా

> **మన్నించాలి**
>
> శ్రీ బాలగంగాధర తిలక్‌గారి "సీతాపతి కథ" కథ ఈ సంచికలో వేస్తామని కిందటి సారి ప్రకటిం చాము. కాని శ్రీకృష్ణుడు త్రివిక్ర ముడై దాదాపు సంచిక సంతటిని ఆక్రమించేశాడు కనుక వచ్చే సంచి కకు దాన్ని వాయిదా వేస్తున్నాము.

బాగా ఇబ్బంది పెట్టేయి(ట)మరి!

*(వచ్చే సంచికలో*
*మరికొన్ని కిచకిచలు)*

> **ఖండిత**
>
> "తారుణ్య మేదోయి
> తారుణ్యమేది ?
> అధర బింబముపైన
> ఆ నైల్యమేమి ?"
>
> "నిద్దురలో నీ కనులు
> ముద్దాడినానె
> నీల కజ్జలరేఖ
> నిలిచె గాబోలు!"
>
> "నీలద్విరేఫముల
> బోలు నీ కనుల
> కెందామరల కాంతి
> కేమి కారణము ?"
>
> "బృందావనమ్మెల్ల
> వెదకి వేసారి
> రేయెల్ల నీ కొరకె
> రెప్పార్ప నైతి !"
>
> "చెక్కు లందునపంటి
> నొక్కులవియేమొ ?"
> "మొన్న నీ నాటినవి
> ఉన్న వచ్చటనె !"
>
> "పలుమారు లిటుభంగ
> పాటొంది, మరల
> నిలువెల్ల నీరౌదు
> నిను గాంచినంత"
>
> "ఏ పాపమెరుగనే
> హృదయాధి దేవి !
> పద పల్లవమ్ముని
> బాస యొనరింతు !"
>
> — "నమ్రాశి"

# ఆయుష్షు

అది తిరుమల గిరులలోని ఓ సుందరమయిన ప్రాంతం. ఎత్తుగా వున్న ఓ శిఖరం మీద తెలుగుతల్లి సంతానం కోరి తపస్సు చేస్తోంది. సంతానార్థినియైన ఆమె శ్రీవేంకటేశ్వరుణ్ణి ధ్యానిస్తోంది. కోటానుకోట్ల మంది సంతానం కలిగిన తెలుగుతల్లి సంతానం కోరి తపస్సు చేయడం ఒకరకంగా చిత్రమూ ఒక రకంగా తద్భిన్న మూనూ! అర్థ శతాబ్దికో, శతాబ్దికో, సహస్రాబ్దికో లేక ఒక యుగానికో అత్యంతావశ్యకమైన మహాపురుషుని పుత్రునిగా పొందగోరి మాత్రమే ఆమె ఈ తపస్సు చేస్తోంది అనుకోవాలి.

తపస్సు ఫలించింది. శ్రీ వేంకటేశ్వరుడు ప్రత్యక్షమైనాడు.

'తపస్వినీ మేలుకో!... తపస్సమాధి నుండి బయల్పడు... నీకేం కావాలో కోరుకో' అన్నాడు.

'స్వామీ! నాకేం కావాలో, ఏమి కోరి నిన్ను ధ్యానించానో నీకు తెలియదా?'

'భక్తులకూ భక్తేతరులకూ ఏమి కావాలో నాకు తెలియక కాదు, భక్తుల నోటి వెంట ఆ కోర్కె విని వారి ముచ్చట చెల్లించటమనేది నాకో ముచ్చట' అన్నాడు వరదుడు.

'ఐనా సరే, నేను అడగకయే నా కోరిక తీర్చు ప్రభూ!'

'నీ కోర్కె సంతానమే కదా! ఇచ్చెదను'

'అంతేకాదు.... నీవే నా యందు పుత్రునిగా జనించి సంగీత ప్రపంచాన్ని సుసంపన్నం చేసి సంపూర్ణాయుష్మడవుగా వుండు' అని తన మనసులోని మాటను చెప్పింది తెలుగుతల్లి.

'అసాధ్యం! అది సాధ్యం కాదు తెలుగువారి తల్లీ!'

'అంటే... అంటే... నా బిడ్డ అర్థాయుష్కుడనా మీ తాత్పర్యం? నేను పూర్ణాయుష్మడైన బిడ్డను కోరితే నీవు అర్థాయుష్కుడ నీయడం తగునా దేవా?'

'నేను అసాధ్యమన్నది నీ కుమారునిగా పుట్టడం గురించి – అది సాధ్యం కాదు అన్న నా మాటకు నీ కుమారుడు అర్థాయుష్కుడనేది నీ భాష్యం – సరే అట్లే జరుగుగాక! దశ దశాబ్దాలుండవలసిన నీ కుమారునికి అందులో సగం అనగా ఐదు దశాబ్దాల ఆయువు నిస్తున్నాను... అజాతశత్రుత్వాన్నిస్తున్నాను... చక్కని సంతానాన్నిస్తున్నాను... తెలుగు భాష ఉన్నంత కాలం ఉండే కీర్తి నిస్తున్నాను... అన్నిటికన్నా మిన్నదైన గంధర్వ గాత్రాన్నిస్తున్నాను' అన్నాడు దేవదేవుడు.

'నీకు తెలియని భాష్యాలూ, వ్యాఖ్యానాలూనా స్వామీ! నా ప్రాప్తము ఇంతేకాబోలు... కాదు కాదు... నీ సంకల్పమే అంతయ్యుంటుంది. బిడ్డకు నీ పేరే పెడతాను... ఆశీర్వదించు స్వామీ!' అన్నది చిన్నబోయిన తెలుగుతల్లి.

'తథాస్తు!'

❖ ❖ ❖

అవే తిరుమల గిరులు.

వేరు వేరు ప్రదేశాలలో రాజూ, శాస్త్రీ, దీక్షితులూ తపస్సు చేస్తున్నారు. ఈ త్రయం కూడా శ్రీవేంకటేశ్వరుని ధ్యానిస్తున్నారు.

ముందుగా స్వామి రాజుకు సాక్షాత్కరించేడు.

'రాజూ... రాజూ... లేవండి... మీ భక్తికి మెచ్చేను. వరాల నివ్వడాని కొచ్చేను'

'స్వామీ! మీరు నన్ను బహువచనంతో మన్నించడం న్యాయమా?'

'సంగీతానికీ, సాహిత్యానికీ నీవు చేసిన సేవకి నిన్ను మన్నించడం న్యాయమేనయ్యా! అయినా నేను మీ భక్తికి మెచ్చేను అన్నది నిన్ను గురించి కాదు–మీ త్రయాన్ని గురించి. అంతేగాక నా భక్తులెప్పుడూ నేను గౌరవింపతగినవారే!'

'త్రయం ఎవరు స్వామీ?' అన్నాడు రాజు.

'త్వరలోనే తెలిపెదను'

'ధన్యుడను స్వామీ! ధన్యుడను!'

'ఏమి కోరి నన్ను గూర్చి తపస్సు చేస్తున్నావో చెప్పు... నెరవేరుస్తాను'

'తెలుగు ప్రజలకు ఓ గొప్ప గాయకుని ప్రసాదించు దేవాధిదేవా! ... అదే నా కోరిక'

'ఇంతకు కొద్దిసేపటి క్రితమే తెలుగుతల్లి కోరిక మేరకు ఒక మహాగాయకుని ఆమెకు పుత్రునిగా ప్రసాదించేను. ఆమె అపభాష్య ఫలితంగా ఆ గాయకుడు అయిదు దశాబ్దాల వయస్కుడయ్యాడు. కాబట్టి నీవు గాయకుణ్ణి కోరనక్కరలేదు. ఏదేని మరొక వరం కోరుకో ... నెరవేరుస్తాను'

'అట్లైనచో ఆ గాయకునికి మరో దశాబ్ది ఆయువు ప్రసాదించు స్వామీ! అదే నా కోర్కె!'

'గాయకునికి మరో దశాబ్దాయువునివ్వడం నీ కోర్కె – కానీ దశాబ్దాల కొలతలతో ఆయువు నివ్వడం తెలుగుతల్లికి నేనిచ్చిన వరంతోనే అయిపోయింది. కనుక నీవు దశాబ్దాల కొలతలతో కాకుండా సంవత్సరాల కొలతలతో కోరుకో తీరుస్తాను'

'ప్రభూ! అట్లైనచో ఆ గాయకునికి మరో పది సంవత్సరాల ఆయువు పొడిగించు'

చిరునవ్వు నవ్విన స్వామి, 'రాజూ! దశాబ్దమననేమి... పది సంవత్సరాలననేమి... నీవు తొమ్మిది సంవత్సరాల ఆయువు నడిగితే ఇచ్చెడివాడనా లేదా అన్నది అలా ఉంచు. కానీ నీ అధిక స్పందనకు గానూ పది అన్నదానిలోని ఒకటి, సున్న కూడుతున్నాను. కూడగా వచ్చిన ఒకటిని – అనగా ఒక సంవత్సరం ఆయుష్షును ఆ గాయకునికి అదనంగా ఇస్తున్నాను. ఇపుడా గాయకుడు అయిదు దశాబ్దాల ఒక్క సంవత్సరం జీవించగలడు' అని అంతర్ధానమయ్యాడు.

నెట్టుకోట సుబ్బారెడ్డి

❖ ❖ ❖

శాస్త్రి దగ్గర –

'శాస్త్రీ నీ తపస్సుకు సంతోషించాను. నీకేం కావాలో కోరుకో... ప్రసాదిస్తాను'

'ధన్యుడను స్వామీ! ధన్యుడను! ప్రధానంగా తెలుగు ప్రజలకూ, ఇతర భాషల ప్రజలకూ ఒక గొప్ప గాయకుణ్ణి ప్రసాదించండి'

'శాస్త్రీ! ఇంతకు కొద్దిసేపటి క్రితమే తెలుగుతల్లి కోరిక మేరకు తెలుగు ప్రజలకు ఒక గంధర్వ గాయకుణ్ణి ప్రసాదించేను. మొదట అయిదు దశాబ్దాల ఆయుఃప్రమాణాన్ని నిర్ణయించేను. ఆ తరువాత రాజు తపస్సుకు మెచ్చి అతనికి వరమివ్వ సంకల్పించగా ఆ గాయకుని ఆయుఃప్రమాణాన్ని పెంచటమే తన కోరికగా చెప్పాడు. దశాబ్దాల కొలత తెలుగుతల్లికి అయిపోగా సంవత్సరాలలో సంవత్సరం రాజుకు అయిపోయింది. తత్ఫలితంగా ఆ గాయకుని ఆయువిప్పుడు అయిదు దశాబ్దాల ఒక సంవత్సరం. కావున నీవు గాయకుణ్ణి కాక ఏదేని మరో వరం కోరుకో... ఇస్తాను'

'స్వామీ! ఆ గాయకునికి మరింత ఆయువు నిమ్మనేదే నా కోరిక కూడా!'

'సరే! తెలుగుతల్లికి దశాబ్దాలూ, రాజుకు సంవత్సరాలలో సంవత్సరం అయిపోయాయి. నీ వంతుకు నెలలున్నాయి. కోరుకో... ప్రసాదిస్తాను'

'మహాభాగ్యం దేవా! అట్లైన పదకొండు నెలల అదనపు ఆయువును ఆ గాయకునికి ప్రసాదించండి. అలాగైతే రాజు కోరిక లాగానే నా కోరికా నెరవేరుతుంది'

'శాస్త్రీ! నేను నెలలు అనగానే బహువచనానికి మొదటిదయిన రెండు అనే నీవు కోరాలి. అట్లుకాక దరిదాపు సంవత్సరమనదగిన పదకొండు నెలలు కోరావు. అంతేగాక రాజు కోరిక తీరినట్లే నీ కోరికా తీరుతుందన్నావు. అలా జరుగునుగాక! రాజుకు ఒకటీ, సున్నా కూడితే ఒకటే వచ్చింది. నీ కోరికలోని పదకొండు సంఖ్యలోని ఒకటీ ఒకటీ కూడగా రెండు వచ్చింది. అంతేగాక మీ త్రయపు వరుసలో నీవు రెండవ వానివి అనతగును. కావున ఆ గాయకునికి రెండు నెలల అదనపు ఆయుర్దాయాన్ని ఇస్తున్నాను. ఇపుడా గాయకుడు అయిదు దశాబ్దాల ఒక సంవత్సరం రెండు నెలల కాలం జీవించబోతున్నాడు'

❖ ❖ ❖

దీక్షితులు దగ్గర –

'దీక్షితులూ!... దీక్షితులూ!'

'ఏడుకొండలవాడా కటాక్షించేవా! తరించేను స్వామీ!'

'దీక్షితులూ! ఏమయ్యా ఇంత కఠోరమైన తపస్సు చేస్తున్నావు. ఏం కోరి?'

'మరేమీలేదు స్వామీ! తెలుగువారికొక అమర గాయకుని ప్రసాదించమని కోరుదామని తపస్సు చేస్తున్నాను. అయినా నేనేమి కోరి తపస్సు చేస్తున్నానో సర్వసంకల్పుడవు నీ వెరుగనిదా?'

'నీ కోరిక నేనెరిగినదే! అయినా నీ చేతనే చెప్పించి ఆ ప్రకారం చేయడం ఓ ముద్దు. ఇంతకీ నీకు కావలసినది తెలుగువారికో అమర గాయకుడు... అంతేగదా?'

'అంతేనా అంటే అంతే కాదు. ఆ గాయకుడు ఇతర భాషలలో కూడా అమరగానం చేయగలగాలి. అంతేగాక....'

'దీక్షితులూ! ఇంతకు ముందే నేను ముగ్గురికి వరాలిచ్చేను. దరిదాపు వారు కోరిందే నీవూ కోరుతున్నావు. టూకీగా జరిగిందేమిటంటే – తెలుగుతల్లి నా గురించి తపస్సు చేసి అయిదు దశాబ్దాల ఆయువు కలిగిన గంధర్వుని పుత్రునిగా పొందింది. రాజు తపస్సుకు మెచ్చి అతనికి వరమివ్వబోయాను. ఆ గాయకునికి ఆయుష్షు పెంచడమే రాజు కోరిన కోర్కె. ఆ క్రమంలో దశాబ్దాల కేటాయింపు అయిపోగా రాజు కోరికకు అంతిమ ఫలితమైన సంవత్సర కాలపు ఆయువు అదనంగా పెంచేను. ఆ తరువాత శాస్త్రికి వరమివ్వబోయాను. అతనూ గాయకుని ఆయువు పెంచడమే తన కోరికగా చెప్పేడు. దశాబ్దాలు తెలుగుతల్లికీ, సంవత్సరాలు రాజుకూ అయిపోగా నెలలలో కోరే అవకాశం శాస్త్రికి దక్కింది. శాస్త్రి కోరిక మేరకు అర్థమయిన రెండు నెలల ఆయువు పెంచేను. అప్పుడా గాయకుడు అయిదు దశాబ్దాల ఒక సంవత్సరం రెండు నెలల ఆయువు గలవాడయ్యేడు. ఒకవేళ నీ కోరిక కూడా ఆ గాయకుని ఆయువు పెంచడమే అయితే చెప్పు తీరుస్తాను. నీకు రోజులలో మాత్రమే కోరే అవకాశముంది'

'అదేమిటి స్వామీ! కోరేందుకు వారాలు మిగిలి ఉండగా రోజులలో కోరమన్నారేమి?'

'దీక్షితులూ! వారాలూ, పక్షాలూ, ఆయనాలూ... మిగిలినవనీ నాకు తెలియకుండానే నిన్ను రోజులలో కోరుకోమన్నానుటయ్యా! సరే నీ ఇష్టప్రకారమే వారాలలో 'వారం' కోరుకో'

'అట్లైన మూడు వారాల పాటు అదనంగా జీవించే అవకాశం ఆ గాయకమణికి కల్పించు స్వామీ!'

'సరే 'వారం' కోరుకో అనగానే నీ వర్ధం చేసుకొని ఒక వారం కోరుకోవాలిగానీ ఆశ కొలదీ మూడు వారాలు కోరతావటయ్యా?'

'మన్నించు స్వామీ! 'వరం' కోరుకో అనినట్లుగా వినిపించింది. 'వారం' కోరుకో అనినట్లు వినిపించలేదు. అందుకే మూడు వారాల పాటు ఆ గాయకునికి అదనంగా ఆయువు కోరేను'

'తెలిసో తెలియకో మీ త్రయానికి చిహ్నంగా నీవు వార త్రయాన్ని కోరుతావని నాకు తెలుసు. కానీ త్రయంలో నీ భాగం మూడవ వంతే గావున నీ కోరికలో కూడా మూడవ వంతే ప్రసాదిస్తాను. ఈ ప్రకారం ఆ గాయకుని అయిదు దశాబ్దాల ఒక సంవత్సరం రెండు నెలల ఒక వారం రోజులపాటు భూమి మీద జీవించి తెలుగు వారినే కాక అనేక ఇతర భాషల వారిని కూడా తన గానామృతంతో అలరించే ఏర్పాటు చేస్తున్నాను. అతని గానానికి అమరత్వాన్నిస్తూ ....అతనికి యశోమరణం లేకుండా కూడా చేస్తున్నాను'

'మహాప్రసాదం!'

❖

*(ఈ కథకి ముక్తాయింపు 93వ పేజీలో)*




**శ్రీ** అవసరాల రామకృష్ణారావుగారు 'బాలజ్యోతి'లో అతి సుదీర్ఘకాలం గణితం గురించి 'కాలమ్' నిర్వహించారనీ, వారి 'కేటూ–డూప్లికేటూ', 'గణిత విశారద' లాంటి పిల్లల నవలలు బహుళ ప్రాచుర్యం పొందాయనీ చెప్పడం అనవసరం! ఆంగ్ల భాషని అందరికీ అందుబాటులోకి తెచ్చే పుస్తకాలు రాశారని కూడా! అలాగే ఆయన రాసిన *'సంపెంగలూ–సన్నజాజులూ'* నవల ఈ నాటికీ సువాసనలను వెదజల్లుతోందని చెప్పడం కూడానూ! కానీ ఆయన రాసిన నవలలన్నింటిలోకీ *'అది ప్రశ్న–ఇది జవాబు'* అపురూపమైనదని పనిగట్టుకుని చెప్పాల్సిన అవసరం ఉంది. దాన్ని గురించి చాలామంది పట్టించుకోకపోవ డానికి కారణం లేకపోలేదు. ఆ నవలని 'యువ' వారు కథగా రెండు సంచికల(అక్టోబరు–నవంబరు, 1967)లో ప్రచురించి రెండు పాతిక రూపాయలు పారితోషికంగా పంపారు. ఆ సంగతి అవసరాలవారు చాలా సందర్భాలలో గుర్తుచేసుకుంటూండేవారు. ఆమీదట దాన్ని ఎమెస్కో వారు పుస్తకంగా (ఏప్రిల్, 1968) ప్రచురించారుగానీ అది ఎమెస్కో పాఠకులకే ఎక్కువగా పరిమిత మైపోయింది. ఆ నవల ఆయనకి చాలా ప్రీతిపాత్రమైనది.

'మీ నవలల్లో నాకది చాలా ఇష్టమైన'దని చెప్పినప్పుడీ విషయం చెప్పి మళ్లీ ఎవరైనా ప్రచురిస్తే బావుండుననీ అన్నారు. ఇది జరిగి నలభై ఏళ్లయినా ఇప్పటికీ తాజాగా ఉంది మదిలో – ఆ నవల కథతో పాటుగా!

నాలుగు మాటల్లో ఈ నవల గురించి :

*ఎక్కడో ఉంది యుద్ధం అనుకుంటారు. దానిలో చేరటంలో అంతరార్థం ఏమిటంటారు? ఆలోచించి చూస్తే మనసున్న ఏ మనిషిలో అంతర్యుద్ధం లేదు? మంచిచెడ్డల సైనికులు ఏ హృదయంలో మాత్రం లేరు?*

డాక్టర్ విజయకుమార్, సిగ్నలింగ్ ఆఫీసర్ శ్రీకృష్ణమూర్తి యుద్ధంలో ఉండగా బాంబింగ్‌లో హాస్పిటల్ ధ్వంసమైపోతుంది. రోగగ్రస్థులైన సైనికులను ప్రాణప్రదంగా చూసుకునే విజయ కుమార్ కుపితుడౌతాడు. అతన్ని కర్తవ్యోన్ముఖుడుగా శ్రీకృష్ణమూర్తి ఎలా మలచగలిగాడన్నదే స్థూలంగా నవలాంశం! ఈ ఇద్దరి జీవితాల్లోనూ చోటుచేసుకున్న అనూహ్యమైన పరిణామాలు యుద్ధం కన్నా భయంకరమైనవి. వాటి ముందు ఈ శత్రు విస్ఫోటనం ఏ మాత్రం? ఈ ఇద్దరి జీవితాల్లోనూ ఇద్దరు స్త్రీలు కలిగించిన పెనుగాలి తుపాను కన్న మిన్న! ఈ ఇద్దరిద్దరి మధ్యా నడిచిన కథల్లో ఎన్నో విపరీత మానసిక ఘర్షణలు! నలుగురికీ ప్రశ్నలు – మరి సమాధానాలేమిటో! నవలను ఆమూలాగ్రం సావధానంగా చదివి ఎవరికి వారే తెలుసుకోవాలి – చెప్పడం కుదరదు!

*ఈ పుస్తకం ఉన్నవారి దగ్గిర మీ దగ్గిర ఉన్న మంచి పుస్తకం కుదువబెట్టి అరువు తెచ్చుకుని చదవండి. మీ మనసు నిండా ఆర్ద్రత నిండి తడి అవుతుంది! మిమ్మల్ని ఆ పాత్రలు ఎన్నేళ్లయినా వెంటాడుతూనే ఉంటాయి! ఇది నిజం!* ❖




Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.